మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయట పెట్టాలని ఉందా?
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా?
సంచలన కథనాలకు కేరాఫ్ గా నిలిచిన
ఇది కద నిజం
తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు
జిల్లా ఇన్చార్జులు మరియు విలేకరులు కావలెను
మా ప్రత్యేకతలు:
నిజాయితీతో కూడిన జర్నలిజం
ప్రజా పక్షాన నిరంతర పోరాటం
సంచలనాత్మక, ప్రత్యేక కథనాలకు ప్రాధాన్యం
పల్లె నుండి పట్టణం వరకు ప్రజా సమస్యలపై కవరేజ్
విలేకరులకు ప్రత్యేక గుర్తింపు
నిజం మా ఆయుధం...
ప్రజలే మా బలం...
మీ ప్రాంత సమస్యలను మా దృష్టికి తీసుకురండి...
ప్రజా గొంతుకగా కలిసి పోరాడదాం!
6300490170, 9848983329
www.edikadanijam.com
నిజం కోసం... సమాజం కోసం... ఇది కద నిజం...

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఆదివారం 06-09-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :2 | సంచిక :80 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయట పెట్టాలని ఉందా?
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా?
సంచలన కథనాలకు కేరాఫ్ గా నిలిచిన
ఇది కద నిజం
తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు
జిల్లా ఇన్చార్జులు మరియు విలేకరులు కావలెను
6300490170, 9848983329
www.edikadanijam.com
నిజం కోసం... సమాజం కోసం... ఇది కద నిజం...

## సురేఖ స్థానంలో ఎవరు?..
# పీసీసీ చీఫ్ క్లారిటీ!


2 లో

- ఇప్పట్లో విస్తరణ లేనట్లేనా?
- హైకమాండ్ నుంచి ఎలాంటి సమాచారం లేదు
- విస్తరణపై నిర్ణయం సీఎందే
- కొండా సురేఖ బర్తరఫ్ ఏఐసీసీ నిర్ణయం
- సురేఖను ఆపేందుకు ప్రయత్నించినా..
- ఢిల్లీ పర్యటనలో విస్తరణ చర్చే లేదు

# తెలంగాణ నీళ్లపై కేటీఆర్ సమరం!

- కేఆర్ఎంబీ ఆదేశాలపై కేటీఆర్ ఫైర్
- కాంగ్రెస్ చేతగానితనమే కారణం!
- ఏపీకి నీళ్ల తరలింపుపై నిలదీత
- శ్రీశైలం, సాగర్‌ను ఏపీకి ధారాదత్తం చేశారా?
- రైతుల పంటలకు నీటి గండం
- జలవిద్యుత్ ఆపితే కరెంట్ కష్టాలే!
- కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు: కేటీఆర్



2 లో

**న్యూస్ డెస్క్, 05 సెప్టెంబరు (ఇది కద నిజం):** శ్రీశైలం ఎడమగట్టు కేంద్రం నుంచి జలవిద్యుత్ ఉత్పత్తిని తక్షణమే నిలిపివేయాలంటూ కృష్ణా నదీ యాజమాన్య బోర్డు జారీ చేసిన ఆదేశాలు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనం, అసమర్థ పాలన వల్లే తెలంగాణ ఈ దుస్థితిని ఎదుర్కోవాల్సి వస్తోందని ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా విరుచుకుపడ్డారు. ఎల్ నినో పేరు చెప్పి రాష్ట్ర హక్కులను కేఆర్ఎంబీ దెబ్బతీస్తున్నా ప్రభుత్వం నోరు మెదపకపోవడం దారుణమన్నారు.

ఏ నిబంధనల ప్రకారం ఆంధ్రప్రదేశ్ వెలిగొండ ప్రాజెక్టుకు నీటిని తరలిస్తోందో బోర్డుకు కనిపించడం లేదా అని నిలదీసిన కేటీఆర్, ఏపీ ప్రభుత్వం తమ రాష్ట్ర ప్రయోజనాల కోసం దృఢంగా పనిచేస్తుంటే, రేవంత్ రెడ్డి సర్కారు మాత్రం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పంపులను మూసివేసి ఏపీకి సహకరిస్తోందని ఆరోపించారు. విభజన చట్టంలోని 11వ షెడ్యూలు నిబంధనలు ఒక్క తెలంగాణకే వర్తిస్తాయా అని ప్రశ్నించిన ఆయన, శ్రీశైలం, సాగర్ రిజర్వాయర్లను సీఎం రేవంత్ పూర్తిగా ఏపీకి ధారాదత్తం చేశారని ధ్వజమెత్తారు.

# బీజేపీతో బీఆర్ఎస్ కుమ్మక్కు

- బీజేపీ గెలుపు కోసం ఓట్ల తొలగింపు కుట్ర
- ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లే టార్గెట్
- సర్ పేరుతో కాంగ్రెస్ ఓట్లకు ఎసరు
- మహారాష్ట్ర, బీహార్‌లో ఇదే వ్యూహం
- తెలంగాణలో దొంగదెబ్బకు కుట్ర జరుగుతోంది
- ఓటు హక్కును కాపాడుకోవాలి: రేవంత్
- ప్రతి బూత్‌లో ఒక్క ఓటూ పోకూడదు

2 లో

# స్కూల్ ఫీజులపై కవిత ఫైర్!

- చట్టం ఎప్పుడో చెప్పాలన్న కవిత
- రెండేళ్లుగా కదలని డ్రాఫ్ట్ బిల్లు
- ఫీజుల దోపిడీపై ప్రభుత్వం మౌనం!
- 5 శాతానికి మించొద్దన్న నిబంధనలు ఏమైనా?
- కార్పొరేట్ స్కూళ్లకు సర్కార్ అండా?
- అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు తేవాలి
- లేకపోతే తల్లిదండ్రులతో ప్రజా పోరు: కవిత



**న్యూస్ డెస్క్, 05 సెప్టెంబరు (ఇది కద నిజం):** నూతన విద్యా సంవత్సరం మొదలై మూడు నెలలు గడుస్తున్నా ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని ఎందుకు తీసుకురాలేదని సీఎం రేవంత్ రెడ్డి ని కల్వకుంట్ల కవిత సూటిగా ప్రశ్నించారు. 2024 మే నెలలోనే స్కూల్ ఫీ రెగ్యులేటరీ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని స్వయంగా హామీ ఇచ్చినా, దానికి సంబంధించిన డ్రాఫ్ట్ బిల్లు రెండేళ్లుగా కేబినెట్‌ను దాటి ముందుకు ఎందుకు కదలడం లేదని ఆమె 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా నిలదీశారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచుతూ సామాన్య విద్యార్థుల తల్లిదండ్రులను నిలువునా దోపిడీ చేస్తున్నా, విద్యాశాఖ మంత్రి బాధ్యతలు కూడా చూస్తున్న ముఖ్యమంత్రి ఎందుకు మౌనంగా ఉంటున్నారని ధ్వజమెత్తారు.

2 లో

# మంచు సరస్సులతో పెను ముప్పు!

- 16 మంచు సరస్సులు డేంజర్ జోన్‌లో
- గ్లోఫ్ ముప్పుపై నిపుణుల హెచ్చరిక
- 40 హిమనీనద సరస్సులపై హైరిస్క్ గుర్తింపు
- వేగంగా కరుగుతున్న మంచుతో పెరుగుతున్న ముప్పు
- సరస్సులపై శాటిలైట్ నిఘా ముమ్మరం
- నీటిమట్టం తగ్గించేందుకు ప్రత్యేక ఆపరేషన్
- సైఫన్, పంపింగ్‌తో నీటిని తరలించే యోచన
- టన్నెళ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణంపై ఫోకస్

2 లో

# ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక రక్షణ!

- ప్రొటెక్షన్ సెల్.. విజిలెన్స్ కమిటీల ఏర్పాటు
- 2026లో 810 కేసులు.. అన్నీ పరిష్కారం
- 14 ప్రత్యేక కోర్టులతో వేగంగా న్యాయం
- బాధితులకు రూ.15.43 కోట్ల పరిహారం
- రాష్ట్రం నుంచి డివిజన్ వరకు పర్యవేక్షణ

2 లో

# ఓట్ల కోసమే ఒవైసీలకు కితాబా?


2 లో

**న్యూస్ డెస్క్, 05 సెప్టెంబరు (ఇది కద నిజం):** ఒవైసీ బ్రదర్స్ దేశభక్తులంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసలు కురిపించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని, తెలంగాణ బీజేపీ అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు పేర్కొన్నారు. దేశభక్తులు అంటే ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అని.. అలాంటి నాయకులతో ఒవైసీలను పోల్చడం విడ్డూరమన్నారు.

# డీఎస్సీ అక్రమాలపై వైసీపీ పోరుబాట!


2 లో

- డీఎస్సీ అక్రమాలపై పేర్ని నాని ఫైర్
- స్పోర్ట్స్ కోటాలోనే కాదు.. అన్ని కోటాల్లోనూ?
- వికలాంగులు, ఓసీ, బీసీ కోటాల్లో అవకతవకలు!
- ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలా?
- పదుల సంఖ్యలో నకిలీ టీచర్లు?
- లోకేష్ విద్యాశాఖపై సంచలన ఆరోపణలు
- డీఎస్సీపై సీబీఐ విచారణకు డిమాండ్
- లోకేష్ రాజీనామా చేసే వరకు పోరాటం!

# దున్నేవాడికి దన్ను..!



- కౌలుదారుల గుర్తింపుపై కసరత్తు
- ముగ్గురు మంత్రులతో సబ్ కమిటీ!
- 25 లక్షల కౌలు రైతులకు ఊరట!
- కౌలుదారులకూ రైతు భరోసా?
- కౌలు రైతులకు కొత్త గుర్తింపు!
- భూమి యజమానులకు నష్టం లేకుండా..!
- కౌలు రైతులపై సర్కారు ఫోకస్!
- రైతు భరోసా కోసం కీలక అడుగు!

**న్యూస్ డెస్క్, 05 సెప్టెంబరు (ఇది కద నిజం):** తెలంగాణలో కౌలుదారుడిని రైతుగానే గుర్తించడం లేదు. అందుకే సర్కారు సాయం అందడం లేదు. అతడి దగ్గర భూమికి సంబంధించిన కాగితం లేదు. ఆ కాగితం ఎందుకు లేదంటే యజమాని ఇవ్వలేదు. ఓనరు ఎందుకు ఇవ్వలేదంటే కౌలు చట్టం ప్రకారం భూములు పోతాయన్న భయం. ఆ భయం ఎందుకొచ్చిందంటే అధికారులు అవగాహన కల్పించలేదు. పట్టాదారుడిని భయపెట్టే పాత కౌలుదారు చట్టాలను రద్దు చేయలేదు. కౌలుదారుడికి మేలు కలిగించే కొత్త చట్టాలను అమలు చేయలేదు. అందుకే ఇన్నాండ్లుగా దున్నేవాడికి ప్రభుత్వ సాయం అందించే వీలు కాలేదు. కౌలు రైతులతో మాకేం సంబంధం? రైతుకు, వారికి మధ్య జరిగే ఇప్పందం. అలాంటప్పుడే ప్రభుత్వం ఏం చేస్తుందంటూ మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీలోనే కొట్టి పారేశారు. వారి ఉనికి లేకుండా చేశారు. కానీ పొరుగున ఏపీలో కౌలు రైతులను గుర్తించి సాయం అందిస్తున్నారు. ఆ విషయాన్ని పరిగణనలోకి తీసుకోలేదు. కాంగ్రెస్ పార్టీ కౌలు రైతులకు కూడా రైతు భరోసా అందిస్తామని గెలిచింది. ఇప్పుడు రేవంత్ రెడ్డి సర్కారు కూడా ఈ గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసేందుకు కసరత్తు చేస్తున్నది. అయితే అనేక సమస్యలు, సందేహాలు తలెత్తుతున్నాయి. పట్టాదారుడికి హక్కుల కల్పనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కౌలుదారుడిని గుర్తించే మార్గాలు ఉన్నాయా? రాతపూర్వక ఒప్పందాలేవీ లేనప్పుడు తానే కౌలు చేస్తున్నానని ఎలా రుజువు చేసుకుంటాడు? వరుసగా మూడేండ్లు ఎవరైనా భూమిని కౌలుకు చేసినా, దున్నినా హక్కులు వస్తాయన్న దుష్ప్రచారం ఉన్నది. పట్టాదారుడికి హక్కులకు భంగం కలగకుండా చేపట్టాల్సిన మార్గాలను ప్రచారంలోకి తీసుకురాలేదు.

మిగతాది 2 లో..

# కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీ టికెట్ల వేడి!

- నాలుగు నెలల ముందే లాబీయింగ్
- గ్రాడ్యుయేట్ సీట్లపై ఉత్కంఠ
- రెండు స్థానాలకు భారీ పోటీ
- ఆశావహుల జోరుగా ప్రయత్నాలు
- గవర్నర్ కోటాలోనూ హైటెన్షన్
- రేవంత్ సన్నిహితుడి పేరు తెరపైకి



**న్యూస్ డెస్క్, 05 సెప్టెంబరు (ఇది కద నిజం):** రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల నగారా మోగకముందే అధికార కాంగ్రెస్ పార్టీలో రాజకీయం వేడెక్కింది. నోటిఫికేషన్ వెలువడటానికి నాలుగు నెలల ముందే హస్తం శిబిరంలో లాబీయింగ్ ప్రక్రియ ఊపందుకుంది.

2 లో

# ఆటో ఛార్జీల పెంపు?

- సోమవారం కీలక భేటీ
- రూ.20 నుంచి రూ.30కి కనీస ఛార్జీ?
- కిలోమీటర్‌కు రూ.14 ప్రతిపాదన
- డిటెన్షన్ ఛార్జీ 75 పైసలు?
- ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు
- ఈ-ఆటోలకు రూ.1.50 లక్షల సాయం
- అగ్రిగేటర్ పాలసీపైనా చర్చ


2 లో

**న్యూస్ డెస్క్, 05 సెప్టెంబరు (ఇది కద నిజం):** రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లు, కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సోమవారం సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర సచివాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి ఆటో కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులతో ఈ సమావేశంలో చర్చించనున్నారు. గత నెల 23న ఆటో యూనియన్ల జేఏసీ ప్రతినిధులు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
ఆదివారం 06-09-2026

# బీజేపీతో బీఆర్ఎస్ కుమ్మక్కు



**న్యూస్ డెస్క్, 05 సెప్టెంబరు (ఇది కద నిజం):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఓట్ల తొలగింపు కుట్రలకు తెరలేపిందని సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం కొడంగల్ నివాసంలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు తనను గుండెల్లో పెట్టుకోవడం వల్లే జాతీయ స్థాయిలో కొడంగల్ కు గుర్తింపు వచ్చిందని, ఇక్కడి ప్రజల అభిమానమే తన బలమని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సర్ పేరుతో నాటకాలు ఆడుతూ.. కాంగ్రెస్ అనుకూల ఓట్లను తొలగించే కుట్ర చేస్తోందని ఆరోపించారు. మహారాష్ట్ర, బీహార్, బెంగాల్ ఎన్నికల్లో ఇదే వ్యూహంతో గెలిచారని, ఇప్పుడు తెలంగాణలోనూ దొంగదెబ్బ తీయాలని చూస్తున్నారని మండిపడ్డారు.

**ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే టార్గెట్..**

వచ్చే ఎన్నికల్లో ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే దుర్బుద్ధితో బీజేపీ ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లను టార్గెట్ చేసిందని విమర్శించారు. గతంలో ప్రతిపక్షాలను అణచివేయడానికి ఈడీ, సీబీఐలను ఉపయోగించిన వారు.. ఇప్పుడు నేరుగా ఓట్లను తొలగించి తడిగుడ్డతో గొంతు కోసే చర్యలకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం వ్యక్తం చేశారు. చిన్న చిన్న తప్పిదాలను సాకుగా చూపి పేదల ఓట్లను గల్లంతు చేస్తున్నారని ఆరోపించారు. ఇక కాంగ్రెస్‌ను ఓడించే ఈ కుట్రలో బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ కూడా మద్దతు ఇస్తోందని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

**కార్యకర్తలకు దిశానిర్దేశం..**

ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకోవాలని, ప్రజల ఓట్లను రక్షించాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలందరిపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రామాల వారీగా బీఎల్ఏ లను సమన్వయం చేసుకోవాలని, ప్రతి నాలుగు గ్రామాలకు ఒక నాయకుడు బాధ్యత తీసుకుని ప్రతి బూత్‌లో ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా అప్రమత్తంగా ఉండాలని రేవంత్ రెడ్డి కోరారు.

# సురేఖ స్థానంలో ఎవరు?.. పీసీసీ చీఫ్ క్లారిటీ!

**న్యూస్ డెస్క్, 05 సెప్టెంబరు (ఇది కద నిజం):** కొండా సురేఖను మంత్రి వర్గం నుంచి తప్పించడంతో కేబినెట్ విస్తరణపై జోరుగా చర్చ జరుగుతున్న వేళ కేబినెట్ విస్తరణపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో చిట్?చాట్?లో మాట్లాడిన ఆయన.. ఇటీవల నిర్వహించిన ఢిల్లీ పర్యటనలో మంత్రివర్గ విస్తరణ గురించి ఎలాంటి చర్చలు జరగలేదని వెల్లడించారు. ఈ పర్యటనలో కేవలం కొండా సురేఖ, చిన్నారెడ్డికి సంబంధించిన అంశాలపై మాత్రమే అధిష్ఠానంతో చర్చ జరిగిందన్నారు. కొండా సురేఖ బర్తరఫ్ అంశం పూర్తిగా ఏఐసీసీ నిర్ణయం అని స్పష్టం చేశారు. ఆమెపై చర్యలను ఆపడానికి ప్రయత్నించినా ఏఐసీసీ సీరియస్ గా ఉందని అందువల్లే నిర్ణయం జరిగిపోయిందన్నారు.

**విస్తరణ ఎప్పుడనేది సీఎందే నిర్ణయం:**

కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లేనని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కేబినెట్ విస్తరణపై హై కమాండ్ నుండి ఎలాంటి సమాచారం లేదని, రాష్ట్రంలో కేబినెట్ విస్తరణ ఎప్పుడు చేపట్టాలనేది పూర్తిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయమని స్పష్టం చేశారు. అదే సమయంలో తనను మంత్రివర్గంలోకి తీసుకుంటారంటూ జరుగుతున్న ప్రచారంపై స్పందిస్తూ ఆ వార్తలపై తనకేమీ సమాచారం లేదని తేల్చిచెప్పారు.

# కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీ టికెట్ల వేడి!

మొదటి పేజీ తరువాయి

రెండు గ్రాడ్యుయేట్, నాలుగు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల భర్తీపై పార్టీ నాయకులు తీవ్ర కసరత్తు చేస్తున్నారు.

పట్టభద్రుల స్థానాలపై ఉత్కంఠ..

ఎమ్మెల్సీలుగా సురభి వాణీదేవి, చింతపండు నవీన్ పదవీ కాలం ముగియనుంది. మహబూబ్ నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కోసం కాంగ్రెస్ పార్టీ నుంచి సామా రామ్మోహన్ రెడ్డి, గాలి హర్షవర్ధన్, బి. వేణుగోపాల్, గౌరీశంకర్ నలుగురు నేతలు తీవ్రంగా లాబీయింగ్ చేస్తున్నారు. ఇక ఖమ్మం–వరంగల్–నల్లగొండ గ్రాడ్యుయెట్ ఎమ్మెల్సీ అభ్యర్థి రేసులో నిలిచేందుకు గుత్తా అమిత్ రెడ్డి, పున్న కైలాశ్ నేత, చనగాని దయాకర్, లోక్ యాదవ్ ఉత్సాహం చూపుతున్నారు. ఈ రెండు నియోజకవర్గాల్లో టికెట్ దక్కించుకోవడానికి ఆశావహులు ఇప్పటినుంచే తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారు.

గవర్నర్ కోటా రేసులో ముమ్మర పోటీ..

వచ్చే నవంబర్, డిసెంబర్ నెలల్లో నాలుగు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ సీట్లు ఖాళీ కానున్నాయి. ఈ నామినేటెడ్ స్థానాల కోసం పార్టీలో పోటీ తారాస్థాయికి చేరింది. ఈ కోటాలో అయోధ్య రెడ్డి, సత్తు మల్లేశ్ పేర్లు ప్రధానంగా పరిశీలనలో ఉన్నాయి. ఈ తరుణంలో రేవంత్‌కు దగ్గరైన బస్వరాజు సారయ్య పేరు అనూహ్యంగా తెరపైకి రావడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే, ఈ వడబోతలో అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతుందనేది వేచి చూడాల్సిందే మరి.

# ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక రక్షణ!




**న్యూస్ డెస్క్, 05 సెప్టెంబరు (ఇది కద నిజం):** ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాల నిరోధక చట్టం అమలు, వారి రక్షణ, సంక్షేమం, అభివృద్ధిపై రాష్ట్రస్థాయి హైపవర్ పర్యవేక్షక కమిటీ సమావేశం జరిగింది. క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయిలో ఎస్సీ, ఎస్టీల రక్షణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. ఎస్సీ, ఎస్టీల రక్షణ, సంక్షేమం, అభివృద్ధి కోసం నాలుగు అంచెల కార్యాచరణ అమలు చేస్తున్నట్లు సమావేశంలో అధికారులు వివరించారు. ప్రత్యేక రక్షణ వ్యవస్థతో పాటు రాష్ట్రస్థాయి ఎస్సీ, ఎస్టీ ప్రొటెక్షన్ సెల్, రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయి విజిలెన్స్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

2026లో 810 కేసుల పరిష్కారం

2026లో ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాల నిరోధక చట్టం కింద 810 కేసులు నమోదయ్యాయని అధికారులు తెలిపారు. నమోదైన కేసులన్నీ పరిష్కరించినట్లు వెల్లడించారు. ఈ కేసుల పరిష్కారం కోసం 14 స్పెషల్ సెషన్ కోర్టులు, ఒక ప్రత్యేక కోర్టు పనిచేస్తున్నట్లు వివరించారు. 2023 నుంచి 2026 ఆగస్టు వరకు ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాల నిరోధక చట్టం కింద నమోదైన 1,478 కేసులకు సంబంధించి బాధితులకు రూ.15.43 కోట్ల పరిహారం అందించినట్లు అధికారులు స్పష్టం చేశారు. బాధితులకు రక్షణ, న్యాయం, సంక్షేమం అందేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

పలువురు ఉన్నతాధికారుల హాజరు

ఈ సమావేశానికి మంత్రులు డీబీవీ స్వామి, వి.అనిత, జి.సంధ్యారాణితో పాటు ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల ఎంపీలు కృష్ణప్రసాద్, దగ్గుమళ్ల ప్రసాద్, ఎమ్మెల్యేలు, కమిటీ సభ్యులు హాజరయ్యారు. హోంశాఖ కార్యదర్శి కుమార్ విశ్వజిత్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్, న్యాయశాఖ అధికారులు కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రక్షణ కల్పించడంతో పాటు వారి సంక్షేమం, అభివృద్ధికి అమలు చేస్తున్న కార్యక్రమాలను మరింత సమర్థంగా పర్యవేక్షించడంపై సమావేశంలో చర్చించారు.

# ఆటో ఛార్జీల పెంపు?

మొదటి పేజీ తరువాయి

నేపథ్యంలో సంబంధిత శాఖల సమన్వయంతో సమస్యలకు వేగవంతమైన పరిష్కారం చూపేందుకు ఈ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

సమావేశంలో చర్చించనున్న ప్రధాన అంశాలు:

-ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు

-అగ్రిగేటర్ పాలసీ రూపకల్పన

-ఆటో కార్మికుల డిమాండ్ మేరకు మీటర్ ఛార్జీల పెంపు

-డీజిల్, పెట్రోల్ ఆటోలను ఈ-ఆటోలుగా రీట్రోఫిట్మెంట్ చేసుకునేందుకు రూ. 1.50 లక్షల ఆర్థిక సహాయం

అధికారులకు ఆదేశం:

ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం అత్యంత సానుకూల దృక్పథంతో పరిశీలిస్తోందని మంత్రి తెలిపారు. వివిధ శాఖల పరిధిలో ఉన్న అంశాలపై సమగ్రంగా చర్చించి, ఆటో డ్రైవర్లకు గరిష్ట ప్రయోజనం చేకూరేలా తగిన నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ భేటీకి పూర్తి సమాచారంతో హాజరుకావాలని రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, రవాణా శాఖ కమిషనర్, కార్మిక శాఖ కమిషనర్ మరియు హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్‌లతో పాటు సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించారు. అలాగే, జేఏసీ ప్రతినిధులను సమావేశానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ కమిషనర్‌కు మంత్రి సూచించారు.

కనీస ఛార్జీ రూ.30కి పెంపు?:

రాష్ట్రంలో ఆటో కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు మీటర్ ఛార్జీల పెంపు అంశంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో పెరిగిన నిర్వహణ వ్యయాలకు అనుగుణంగా ఆటో మీటరు ఛార్జీలను పెంచేందుకు ఆటో ఛార్జీల పునఃసమీక్ష కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనల ప్రకారం... ప్రస్తుతం ఉన్న కనీస ఛార్జీని రూ.20 నుండి రూ.30కి పెంచబోతున్నారు. తొలి 1.6 కిలోమీటర్లకు రూ.30, ఆ తర్వాత ప్రతి కిలోమీటరుకు రూ.14 చొప్పున వసూలు చేసేలా కొత్త టారిఫ్‌ను కమిటీ సూచించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ట్రాఫిక్‌లో ఆగినప్పుడు ప్రతి నిమిషానికి 75 పైసల డిటెన్షన్ ఛార్జీ విధించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం నుండి అధికారిక ఉత్తర్వులు వెలువడిన తర్వాత డిజిటల్ మీటర్ల రీసెట్ కోసం మూడు నెలల సమయం ఇచ్చి, ఆ లోపు పాత–కొత్త ఛార్జీల టారిఫ్ కార్డులను ఆటోల్లో ప్రదర్శించేలా చర్యలు తీసుకుంటారని సమాచారం.

# తెలంగాణ నీళ్లపై కేటీఆర్ సమరం!

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఆయకట్టుతో పాటు కల్వకుర్తి, జూరాల, నెట్టెంపాడు, భీమా ఎత్తిపోతల పథకాల పరిధిలోని రైతుల పొలాలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడిందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు.

ఇప్పుడు జల విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేస్తే వ్యవసాయ బోర్ల కింద పంటలు సాగు చేస్తున్న రైతులకు విద్యుత్ కొరత తప్పదని హెచ్చరించారు. ఆగస్టు 21న శ్రీశైలంలో 169 టీఎంసీల నీరుండగా, కేవలం 15 రోజుల్లోనే 30 టీఎంసీలు తగ్గిపోయి 139 టీఎంసీలకు పడిపోయిందని, కల్వకుర్తి (కేఎల్ఐ) ద్వారా పరిమితంగా నీటిని ఎత్తిపోస్తుంటే మిగిలిన నీరంతా ఎక్కడికి పోయిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. కృష్ణా జలాలను ఏపీ యథేచ్ఛగా తరలించుకుపోతున్నా కాంగ్రెస్ పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ సర్కారు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో గట్టిగా ఎండగడతామని, ఈ అసమర్థ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని కేటీఆర్ స్పష్టం చేశారు.

# స్కూల్ ఫీజులపై కవిత ఫైర్!

మొదటి పేజీ తరువాయి



చివరకు వంద ఎకరాల ప్రభుత్వ భూమిలో నడుస్తున్న హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సైతం భారీగా ఫీజులు పెంచినప్పటికీ ప్రభుత్వం కట్టడి చేసే ప్రయత్నం చేయకపోవడం కార్పొరేట్ విద్యా వ్యాపారానికి కొమ్ముకాయడమేనని ఆమె ఆరోపించారు.

1994 నాటి జీవో ఎం.ఎస్. 01 ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో గవర్నింగ్ బాడీలే ఫీజులను నిర్ణయించాలని, వార్షిక పెంపు 5 శాతానికి మించకూడదని స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ తెలంగాణలో ఆ జీవోను ఎందుకు అమలు చేయడం లేదని కవిత ప్రశ్నించారు. ప్రభుత్వం బడ్జెట్ స్కూళ్లను దెబ్బతీస్తూ కార్పొరేట్ శక్తులకు మేలు చేకూరుస్తోందని మండిపడ్డారు. మరో రెండు రోజుల్లో ప్రారంభం కానున్న శాసనసభ సమావేశాల్లోనే తక్షణమే పాఠశాల ఫీజుల నియంత్రణ బిల్లును ప్రవేశపెట్టి, దానిని చట్టసభల్లో ఆమోదింపజేసి అన్ని ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో కచ్చితంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకురావడంలో విఫలమైతే, బాధిత తల్లిదండ్రులను కలుపుకుని పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు చేపడతామని ఆమె హెచ్చరించారు.

# మంచు సరస్సులతో పెను ముప్పు!



**న్యూస్ డెస్క్, 05 సెప్టెంబరు (ఇది కద నిజం):** హిమాలయ రాష్ట్రమైన సిక్కింలో పొంచి ఉన్న గ్లేషియల్ లేక్ అవుట్‌బర్స్ట్ ఫ్లడ్ (గ్లోఫ్) ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు స్పీడప్ చేసింది. ఈ క్రమంలో రాష్ట్రంలో అత్యంత ముప్పు పొంచి ఉన్న 40 హిమనీనద (మంచు) సరస్సులను నిపుణులు గుర్తించారు. వీటిలో 16 సరస్సులు అత్యంత ప్రమాదకరమైన 'కేటగిరీ ఎ' విభాగంలో ఉన్నట్లు హెచ్చరించారు. ఇటీవల నేపాల్ సంభవించిన ఆకస్మిక వరదల వల్ల వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. నేపాల్ ప్రళయాలకు కారణం గ్లోఫ్ కాకపోయినప్పటికీ, హిమాలయ ప్రాంతాల్లో వేగంగా మంచు కరుగుతున్న కొద్దీ నూతనంగా ఏర్పడుతున్న సరస్సుల వల్ల ప్రమాద తీవ్రత పెరుగుతోందని ఈ ఘటన స్పష్టం చేస్తోంది. అందుకే ఈ సరస్సుల నుంచి ముప్పును తగ్గించడానికి సిక్కిం ప్రభుత్వం, నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ, ఇతర కేంద్ర సంస్థలతో కలిసి వాటిపై నిఘా పెట్టడమే కాకుండా, క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ పనులను చేపట్టాలని ప్రతిపాదించింది. అయితే అన్ని సరస్సులకు ఒకే రకమైన పరిష్కారం సరిపోదని, సరస్సుల స్వభావాన్ని బట్టి ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తున్నట్టు అధికారులు వెల్లడించారు. శాటిలైట్ ఫొటోలు, రిమోట్ సెన్సింగ్ సాంకేతికత ద్వారా మంచు సరస్సుల మార్పులను శాస్త్రవేత్తలు నిశితంగా పరిశీలిస్తున్నారు. నీటి మట్టాన్ని తగ్గించేందుకు సైఫన్, పంపింగ్, ప్రత్యేక డ్రైనేజీ కాలువలు,టన్నెళ్ల నిర్మాణం వంటి పద్ధతులను పరిశీలిస్తున్నారు.

# ఓట్ల కోసమే ఒవైసీలకు కితాబా?

మొదటి పేజీ తరువాయి

కేవలం ఓట్ల కోసమే ఓవైసీలను సీఎం పొగుడుతున్నారని విమర్శించారు. సికింద్రాబాద్ యశోదా ఆసుపత్రి వద్ద శుక్రవారం రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. అసలు రేవంత్ రెడ్డి ఏ అర్హతను చూసి ఒవైసీ సోదరులకు దేశభక్తి సర్టిఫికెట్లు ఇస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు.

గతంలో 15 నిమిషాలు పోలీసులను పక్కకు జరిపితే ఈ దేశంలో ఎవరి పరిస్థితి ఎలా ఉంటుందో చూపిస్తామంటూ బెదిరింపులకు దిగినందుకా? పబ్లిక్‌లో ఆవు మాంసం తింటాం, గోమాంసం బాగుంటుంది అంటూ మాట్లాడినందుకు మెచ్చుకుని దేశభక్తి సర్టిఫికెట్లు ఇస్తున్నారా? అని ప్రశ్నించారు. మోడీకి, అమిత్ షాకు దేశభక్తి ఉందని రేవంత్ రెడ్డి ఒప్పుకున్నందుకు సంతోషమని, కానీ ఒవైసీలకు దేశభక్తి సర్టిఫికెట్లు ఇవ్వడం మాత్రం ఈ దేశంలో ప్రతి ఒక్కరినీ అవమానించడమేనన్నారు.

# డీఎస్సీ అక్రమాలపై వైసీపీ పోరుబాట!



**న్యూస్ డెస్క్, 05 సెప్టెంబరు (ఇది కద నిజం):** డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరుగుతున్నాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర ఆరోపణలు చేశారు. ఏ రంగంలో దొంగలు ఉన్నా జరిగే నష్టం కంటే.. గురువుల్లో అక్రమాలకు పాల్పడేవారు ఉంటే నష్టం మరింత ఎక్కువగా ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయుల్లో అక్రమాలు జరిగితే భవిష్యత్తు సమాజానికే ప్రమాదమని వ్యాఖ్యానించారు. విద్యాశాఖను మంత్రి నారా లోకేష్ కావాలనే తీసుకున్నారని, విద్యావ్యవస్థలో అక్రమాలకు పాల్పడే వారిని ప్రోత్సహించారని పేర్ని నాని ఆరోపించారు. స్కామ్‌లు చేసి డబ్బులు సంపాదించేందుకే విద్యాశాఖను తీసుకున్నారని విమర్శించారు. ఉపాధ్యాయులు ఎన్నికల విధుల్లో పాల్గొంటారనే కారణంతో తమకు అనుకూలమైన వారిని టీచర్లుగా నియమించారని ఆరోపించారు.

అన్ని శాఖల్లోనూ లోకేష్ పెత్తనం కొనసాగుతోందని, రాష్ట్రంలో సంపాదించిన డబ్బును విదేశాల్లో దాచుకుంటున్నారని పేర్ని నాని ఆరోపించారు. లోకేష్ నెలకోసారి విదేశాలకు ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. తనతో చర్చకు వస్తానని సవాల్ చేసిన లోకేష్.. తాను ఆధారాలతో వస్తుంటే చర్చ నుంచి తప్పించుకుంటున్నారని విమర్శించారు. డీఎస్సీ స్కామ్‌కు సంబంధించిన సాక్ష్యాలు, ఆధారాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని పేర్ని నాని అన్నారు. నిన్నటి వరకు ప్రగల్భాలు పలికిన లోకేష్ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. 'డీఎస్సీ అంటే టీడీపీ' అని గతంలో చెప్పారని, ఇప్పుడు జరుగుతున్న పరిణామాలే మీ డీఎస్సీనా అని నిలదీశారు. స్పోర్ట్స్ కోటాలోనే కాకుండా వికలాంగుల కోటాలోనూ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఓసీ, బీసీ కేటగిరీల్లోనూ అవకతవకలు చోటుచేసుకున్నాయని చెప్పారు. దొంగ సర్టిఫికెట్లు సృష్టించి ఉద్యోగాలు ఇచ్చారని, పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని వారికి కూడా ఉద్యోగాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు.

పదుల సంఖ్యలో ఫేక్ టీచర్లు?

ఒక్కరు, ఇద్దరు కాకుండా పదుల సంఖ్యలో నకిలీ ఉపాధ్యాయులు బయటపడుతున్నారని పేర్ని నాని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఇక చర్చలతో కాలయాపన చేయకుండా సమగ్ర విచారణ జరగాల్సిందేనని డిమాండ్ చేశారు. ఆధారాలతో అక్రమాలు బయటపడిన తర్వాత కూడా చర్చలు ఎందుకని ప్రశ్నించారు. అంతేకాదు.. విద్యాశాఖ మంత్రి లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలని పేర్ని నాని డిమాండ్ చేశారు. డీఎస్సీ వ్యవహారంపై సీబీఐ విచారణకు ఆదేశించాలని కోరారు. చర్చల అంకం ముగిసిందని, ఇక విచారణ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. లోకేష్ రాజీనామా, సీబీఐ విచారణ.. ఈ రెండు డిమాండ్లు నెరవేరే వరకు తమ ఉద్యమం ఆగదని పేర్ని నాని హెచ్చరించారు.

# దున్నేవాడికి దన్ను..!

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కౌలుదారులను గుర్తించి ఆదుకుంటామన్న హామీని నెరవేర్చేందుకు కేబినెట్ సబ్ కమిటీని వేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. కమిటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు ఉన్నారు. త్వరలోనే కౌలుదారులకూ న్యాయం జరుగుతుందన్న ఆశలు చిగురిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో కౌలుదారు చట్టాన్ని రద్దు చేసి కొత్తగా 'ది క్రాప్ కల్టివేషన్ రైట్స్ యాక్ట్'ని అమలు చేస్తూ సీసీఆర్సీ కార్డులను జారీ చేస్తున్నది. ఉమ్మడి రాష్ట్రంలో 'భూమి ఆధీకృత సాగుదారు చట్టం–2012' ప్రకారం గుర్తింపు ప్రక్రియ చాలా ఈజీ అని, పట్టాదారులకు ఎలాంటి నష్టం, కష్టం, సమస్య రాదని ప్రచారం చేయకపోవడం గందరగోళాన్ని సృష్టిస్తున్నది. కౌలుదారులకు మేలు చేయాలంటే గుర్తింపు ప్రక్రియపై తలెత్తిన సందేహాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉన్నది. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ కమిషన్ కౌలుదారుల గుర్తింపుపై రెండు సార్లు రిపోర్టును సమర్పించింది.

**40 శాతం కౌలు భూమి..**

రాష్ట్రంలో కౌలు రైతుల సంఖ్య పెరుగుతూనే ఉన్నది. 10 ఏండ్ల క్రితం నీతి అయోగ్ అంచనా ప్రకారం రాష్ట్రంలో 14 శాతం భూమి మాత్రమే కౌలుదారుల సాగులో ఉంది. ఇప్పుడది 30 నుంచి 40 శాతానికి పెరిగినట్టు అంచనా. సుమారు 25 లక్షలకు పైగా కౌలు రైతులు ఉన్నారు. వీళ్లను రైతులుగా గుర్తించకపోవడం వల్ల రైతు భరోసా, రైతు బీమా, పంట రుణాలు అందడం లేదు. కనీసం పండించిన పంటను అమ్ముకోలేని దుస్థితి. ఆఖరికి యూరియా వంటి ఇన్ పుట్ సబ్సిడీని కూడా పొందలేకపోతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రుణ అర్హత కార్డులను జారీ చేసేందుకు 2011లో చట్టం చేసింది. అప్పట్లో రెండేండ్ల పాటు 5 లక్షల మందికి పైగా కార్డులు పొందారు. ఆ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం నిలిపివేసినట్టు రిపోర్టులో పేర్కొన్నారు. తాజాగా భూ యజమానులతో సంబంధం లేకుండానే కౌలురైతుల గుర్తించాలన్న డిమాండ్ వినిపిస్తున్నది. దీని వల్ల కౌలురైతులు, పట్టాదారుల మధ్య విభేదాలు తలెత్తే అవకాశం ఉంటుంది. మరుసటి ఏడాది నుంచి కౌలుకి ఇచ్చి ఇక్కట్లు కొని తెచ్చుకోవడం ఎందుకన్న భావన పెరుగుతుంది. దాని వల్ల బీడు భూమి ఏటేటా పెరిగే అవకాశం ఉంటుంది.

**రైతు కమిషన్ సూచనలు..**

-ఆధీకృత సాగుదారుల చట్టం 2011(ఎల్ఈసీ యాక్ట్) ను అమలు చేసి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలి.

-కౌలు కార్డుల చట్టంలో భూ యజమాని అభ్యంతరం పెట్టకుంటేనే కార్డు జారీ అవుతుంది. ఈ కార్డు 11 నెలల కాలమే చెల్లుబాటు అవుతుంది.

- పాత కౌలు చట్టం రద్దు కాకపోవడం వల్ల భూ యజమానులకు భయాందోళనలు ఉన్నాయి. కౌలుకి ఇస్తే భూమి హక్కులు పోవన్న భరోసా ప్రభుత్వం కల్పించాలి. తెలంగాణ వ్యవసాయ, కౌలుదారుల చట్టం, 1950 ని రద్దు చేయాలి.

-ఆధీకృత సాగుదారుల చట్టాన్ని సవరించి కార్డుల జారీని బాధ్యతను రెవెన్యూ శాఖను తప్పించి వ్యవసాయ శాఖకు అప్పగించాలి. అప్పుడే కౌలుదారులకు హక్కులు పోతాయన్న భయం యజమానులకు పోతుంది.

**యజమానుల సందేహాలు**

-కౌలు రైతులకు రైతు భరోసా అందిస్తే పట్టాదారులకు వచ్చే ఇబ్బంది ఏం ఉండకపోవచ్చు. కానీ భూమిని కౌలుకి ఇవ్వడం వల్ల తమకు సాయం రాదని పట్టాదారు తన భూమిని కౌలుకి ఇవ్వడం ఆపేయొచ్చు.

- పట్టాదారుడు, రైతుకు మధ్య అవగాహనతో కుదుర్చుకున్న ఒప్పంద అగ్రిమెంట్ ప్రకారం వెళ్లటం వల్లనే సాధ్యం. కానీ ఎక్కడ వాళ్ల పేర్లు రికార్డుల్లోకి ఎక్కుతాయోనని భయం. ఆ తర్వాత కొన్నేళ్లకు తనదేనంటే ఎట్లా? అన్న భయంతో అగ్రిమెంట్ కుదుర్చుకోవడానికి ముందుకు రారేమో. దాంతో బీడు భూమి పెరుగుతుంది.

-కౌలుకు తీసుకున్నట్లుగా ఎలాంటి ఆధారాల్లేవు. అలాంటప్పుడు అప్లై చేయడం ఎలా సాధ్యం?

-కొంత సొంత భూమి, మరికొంత కౌలుకు తీసుకొని సాగు చేసుకుంటున్న వారి సంఖ్యే అధికం. అంటే రైతు, కౌలురైతు ఒక్కరే. అప్పుడు రెండింటా అర్హత ఉంది. కానీ అప్లై చేయడం సాధ్యమేనా?

**గుర్తింపునకు మార్గాలివే..**

1. ఉమ్మడి రాష్ట్రంలో భూమి ఆధీకృత సాగుదారు చట్టం–2012(ల్యాండ్ లైసెన్స్ కల్టివేటర్స్ యాక్ట్) అమల్లోకి వచ్చింది. దీని ద్వారా పట్టాదారుల అనుమతితో గుర్తింపు కార్డు ఇస్తారు. రాతపూర్వకంగా లేకపోయినా ఫర్వాలేదు. ప్రతి మార్చి, ఏప్రిల్ నెలల్లో గ్రామ స్థాయిలోనే గుర్తించాలి. ఈ గుర్తింపు ప్రక్రియను రెవెన్యూ రికార్డుల్లో ఎక్కడా ఎంట్రీ చేయరు. లోన్స్ రిజిస్టర్‌లో మాత్రమే రాస్తారు. దీని ద్వారా లోన్ ఎలిజిబుల్ కార్డులను జారీ చేస్తారు. దాని ద్వారా పంట రుణాలు, సబ్సిడీ పథకాలను పొందొచ్చు. ఈ గుర్తింపు కార్డు విలువ ఆ ఏడాదికే పరిమితం. దాని ద్వారా పట్టాదారుడికి కూడా ఎలాంటి సమస్యా ఉండదు. కేవలం 11 నెలల కాల పరిమితితో లోన్ ఎలిజిబిలిటీ కార్డులను జారీ చేయడం ద్వారా ఎలాంటి సమస్యా ఉత్పన్నం కాదన్న వాస్తవాలను పట్టాదారులకు అవగాహన కల్పించాలి.

2. ఆంధ్రప్రదేశ్‌లో ది క్రాప్ కల్టివేషన్ రైట్స్ యాక్ట్‌ని అమల్లోకి తీసుకొచ్చారు. పట్టాదారుడు, కౌలుదారుడు తెల్ల కాగితం మీద ఈ ఏడాదికి కౌలుకు ఇస్తున్నట్టు రాసుకుంటారు. దానిపై గ్రామ స్థాయి అధికారి కౌంటర్ సైన్ చేస్తే చాలు. ఆ కాగితమే గుర్తింపుగా ఉపయోగపడుతుంది. దాన్ని వినియోగించుకొని అన్ని రకాల పథకాలను సద్వినియోగం చేసుకోవచ్చు. అయితే ఈ చట్టాన్ని అమలు చేయడంలో తొలుత ఎస్సీ, ఎస్టీలకు భూమిని కౌలుకు ఇస్తే.. కౌలుదారుడికి, పట్టాదారుడికి ఇద్దరికీ సాయం అందిస్తున్నారు. ఎక్కడా రికార్డుల్లో నమోదు చేయరు. కానీ కౌలుదారుడికి న్యాయం జరుగుతున్నది.

3. కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను చేపట్టింది. రైతుందరికీ యూనిక్ నంబర్‌ని ఇస్తున్నది. దాని ఆధారంగా ఈ క్రాప్ బుకింగ్ ద్వారా కౌలుదారులను గుర్తించే వీలున్నది. కర్నాటక, ఏపీలో భూ కమతాలను జియోట్యాగింగ్ చేశారు. అక్కడికి వెళ్లిన వ్యవసాయ సిబ్బంది సాగు చేస్తున్న వారి ఫొటోలను అప్ లోడ్ చేస్తుంది. అయితే యజమానులకు ఓటీపీ వెళ్తుంది. ఆ ఓటీపీ చెప్పడం ద్వారానే కౌలుదారుల గుర్తింపు పూర్తవుతుంది. ఇక్కడ రాతపత్రాలు ఏవీ ఉండవు.

4. కౌలుదారు తెల్లకాగితంపై తన సాగు వివరాలను స్పష్టం చేస్తూ తెల్ల కాగితం మీద దరఖాస్తు చేసుకోవాలి. గ్రామ సభ పెట్టి బహిరంగంగా ప్రకటించాలి. పట్టాదారులెవరూ ఆబ్జెక్షన్ చేయకపోతే కౌలు రైతుగా ఆ ఏడాదికి గుర్తించొచ్చు. అగ్రిమెంట్ పేపరు కూడా ఉండదు.

ఇది కద నిజం

ఆదివారం 06-09-2026

# శ్లోక స్కూల్లో ఉల్లాసంగా టీచర్స్ డే వేడుకలు

**- ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు - టీచర్లను సన్మానించిన యాజమాన్యం**



ఇది కద నిజం, కుక్కునూరు: మండల కేంద్రంలోని శ్లోక స్కూల్లో టీచర్స్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో పాఠాలు బోధిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉపాధ్యాయుల బాధ్యతలు, వారి ప్రాధాన్యతను విద్యార్థులు ప్రత్యక్షంగా అనుభవించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. టీచర్స్ డే సందర్భంగా ఉపాధ్యాయులకు ఉత్సాహాన్ని కలిగించేలా పలు ఆటపాటల పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. పోటీల్లో విజయం సాధించిన ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులందరినీ స్కూల్ కరస్పాండెంట్స్ మాదినేని శ్రీనివాస్, సుజాత, మనోజ్, రమ్య ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ, విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని టీచర్స్ డే వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.

# సిద్దాపూర్--మద్దెల చెరువు రహదారి అధ్వాన్నం

**గుంతలమయంగా మారిన రహదారి ప్రయాణికుల అవస్థలు**



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పిట్లం: కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని సిద్దాపూర్ శివారు నుంచి మద్దెల చెరువు వరకు ఉన్న రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారింది. రహదారిపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు కురిసిన సమయంలో గుంతల్లో నీరు నిలిచిపోవడంతో రహదారి పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది. ద్విచక్ర వాహనదారులు, రైతులు, గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ మార్గంలో ప్రయాణించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు స్పందించి రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టి, శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# తెలంగాణ నీటి హక్కులను హరిస్తున్నా సీఎం మౌనమెందుకు?

**హక్కులు కాపాడాల్సిన ముఖ్యమంత్రే ఏపీకి వంత పాడటం దౌర్భాగ్యం**

**కృష్ణా నీటి జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగడంలో మొదటి ముద్దాయి బీఆర్ఎస్సే**

**కృష్ణా నీటిని పూర్తి స్థాయిలో వాడుకునేందుకు జూరాల వద్ద లిఫ్ట్ నిర్మించాలి**

**తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు కామెర నవీన్ కుమార్**

ఇది కద నిజం,హైదరాబాద్ :

తెలంగాణ నీటి హక్కులను కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) ద్వారా ఏపీ హరించుకుపోతుంటే మన ముఖ్యమంత్రి సోయి లేకుండా వ్యవహరిస్తున్నారని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు కామెర నవీన్ కుమార్ మండిపడ్డారు. తెలంగాణ నీటి ప్రయోజనాలను తాకట్టు పెట్టేలా మన ముఖ్యమంత్రే ఏపీకి వంత పాడుతున్నారని అన్నారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కృష్ణా నీటి హక్కులను కాపాడాల్సిన సమయంలో కొడంగల్–నారాయణ్ పేట్, మక్తల్ అనే బక్వాస్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సీఎం ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఏపీకి వంతు పాడుతూ మోడీ ముందు సీఎం మోకరిల్లుతున్నారని.. ఆయనను తెలంగాణ ప్రజలు క్షమించరని అన్నారు.

**ఏపీ దోపిడీపై మౌనమెందుకు?**

తెలంగాణ నీటి హక్కులను కాపాడాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏపీకి వంత పాడుతుండటం సిగ్గుచేటని అన్నారు. ఎల్ నినో పేరు చెప్పి కేఆర్ఎంబీ జల దోపిడీకి సహకరిస్తోందని అన్నారు. విభజన చట్టం నిబంధనలు ఒక్క తెలంగాణాకే వర్తిస్తాయా.. ఏపీ వర్తించవా.. ఆ విషయం కేఆర్ఎంబీకి తెలియదా అని ప్రశ్నించారు. శ్రీశైలంలో పవర్ జనరేషన్ ఆపాలని ఆదేశించడం ఏకపక్షమని.. కేఆర్ఎంబీ తీరును కేంద్రం వద్ద సీఎం ఎండగట్టాలని డిమాండ్ చేశారు. పోతిరెడ్డిపాడు ఏపీ నీటిని మళ్లించుకునేందుకే శ్రీశైలంలో పవర్ జనరేషన్ ఆపాలని కేఆర్ఎంబీ ఆదేశించిందని మండిపడ్డారు. ఈ వాటర్ ఇయర్ లో ఏపీ ఇప్పటి వరకు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 26 టీఎంసీలు, సాగర్ కుడి కాల్వ ద్వారా 12 టీఎంసీలు, కేడీఎస్ కు 26 టీఎంసీలు వాడుకుందని.. అదే సమయంలో హైదరాబాద్ తాగునీటితో కలుపుకొని తెలంగాణ వాడుకున్న నీళ్లు 15 టీఎంసీలకు మించలేదన్నారు. ఏపీ జల దోపిడీని అడ్డుకోవాల్సిన ముఖ్యమంత్రి కేంద్రం చేస్తున్న అన్యాయంపై ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. మాట్లాడితే పాలమూరు బిడ్డను అని చెప్పుకునే ముఖ్యమంత్రి కృష్ణా నీళ్లలో అన్యాయం జరుగుతుంటే మాట్లాడకపోవడం అన్యాయమన్నారు.




**మోడీ ముందు మోకరిల్లితే ప్రజలు క్షమించరు**

కృష్ణాలో మన నీటి హక్కులను పూర్తి స్థాయిలో వాడుకోవాలంటే జూరాల భారీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ చేపట్టాలని నవీన్ సూచించారు. తెలంగాణ రక్షణ సేన తరఫున ఈ విషయాన్ని పదే పదే చెప్తున్నామని గుర్తు చేశారు. జూరాల నుంచి ఎత్తిపోతల పథకం చేపట్టకుండా కేసీఆర్ తప్పు చేశారని.. అదే తప్పును రేవంత్ కొనసాగిస్తున్నారని తెలిపారు. కృష్ణా జలాల దోపిడీపై సీఎం మౌనం వహిస్తూ ఏపీకి వంత పాడుతుండటంతో కేఆర్ఎంబీ ఆడింది ఆట పాడింది పాటగా తయారైందన్నారు. వెలిగొండ టన్నెల్, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, సాగర్ కుడి కాల్వ, కృష్ణా డెల్టా సిస్టం నుంచి ఏపీ జల దోపిడీ చేస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. పాలమూరు బిడ్డ అయిన రేవంత్ రెడ్డి ఆ ప్రాంతానికి అన్యాయం చేసే విధంగా ఎందుకు మోడీ ముందు మోకరిల్లుతున్నారో చెప్పాలన్నారు. కేఆర్ఎంబీ తీరును వ్యతిరేకిస్తూ కేంద్రంపై జంగ్ సైరన్ చేయాలని నవీన్ సూచించారు. లేదంటే తెలంగాణ భవిష్యత్ తరాలు సీఎం క్షమించవన్నారు. ముందు పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్ట్ లు పూర్తి చేయటంతో పాటు జూరాల వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను నిర్మించాలని డిమాండ్ చేశారు.

**నాడు అన్యాయం చేసి ఇప్పుడు విన్యాసాలా?**

కృష్ణా జలాల విషయంలో కేఆర్ఎంబీ విధానాలపై బీఆర్ఎస్ చేస్తున్న విన్యాసాలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయని అన్నారు. ఇదేదో కొత్తగా జరుగుతున్నట్లు ఆ పార్టీ మాట్లాడుతోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలోనూ ఎన్నో సార్లు కేఆర్ఎంబీ పవర్ జనరేషన్ ను ఆపే ప్రయత్నం చేసిందని గుర్తు చేశారు. అప్పుడు బీఆర్ఎస్ ఏం చేసిందని ప్రశ్నించారు. కృష్ణా జలాల్లో మొదటి రెండేళ్లు ఏపీకి 63 శాతం, తెలంగాణకు 37 శాతం పంపకాలుండగా దాన్ని ఏపీకి 66 శాతం, తెలంగాణకు 34 శాతానికి తగ్గించడానికి అని ఒప్పుకున్నదే బీఆర్ఎస్ సర్కారు అని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ను మించి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు.

# ఘనంగా పోతిరెడ్డిపల్లి ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు





ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పోతిరెడ్డిపల్లి: శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో 13వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ఆంజనేయ స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించడంతో పాటు లక్షా 11 వేల తమలపాకులతో ప్రత్యేక అర్చన చేపట్టారు. శివుడికి ప్రత్యేక అభిషేకంతో పాటు 2 లక్షల 11 వేల ఏక బిల్వపత్రాలతో అర్చన నిర్వహించారు. వేడుకలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు తేజ, ప్రధాన అర్చకుడు సురేష్ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగాయి.

# కృష్ణాష్టమి పూజల్లో పాల్గొన్న పద్మారావు గౌడ్



ఇది కద నిజం,సికింద్రాబాద్ : సీతాఫలమండీ లో త్రీ స్టార్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణాష్టమి పూజల్లో సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ ముఖ్య అతిదిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువ నేత కిశోర్ కుమార్ గౌడ్, త్రీ స్టార్ అధ్యక్షులు బొగ్గుల కృష్ణ, నేతలు చెన్నయ్య గౌడ్, అశ్విన్ కుమార్, సామ్రాట్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

# డిగ్రీ ప్రవేశాలపై ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలి

**నాలుగు నెలలుగా విద్యార్థులను అయోమయంలో ఉంచడం సరికాదు: యుఎస్ఎఫ్ఐ**




ఇది కద నిజం,మదనపల్లి, సెప్టెంబర్ 5: రాష్ట్రంలో డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల కోసం విద్యార్థులు నాలుగు నెలలుగా ఎదురుచూస్తున్నప్పటికీ ప్రభుత్వం, ఉన్నత విద్యాశాఖ ఇప్పటివరకు ప్రవేశాల ప్రక్రియపై స్పష్టత ఇవ్వకపోవడం తీవ్ర ఆందోళనకరమని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యు.ఎస్.ఎఫ్.ఐ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహ సర్వేపల్లి అన్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి ప్రశాంత్ నగర్‌లోని యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యలో చేరేందుకు ఎదురుచూస్తున్నారని, అయితే డిగ్రీ ప్రవేశాల ప్రక్రియలో జరుగుతున్న జాప్యం కారణంగా విద్యార్థులు తీవ్ర అయోమయానికి గురవుతున్నారని తెలిపారు. ఒకవైపు విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్నా, మరోవైపు డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు పూర్తికాకపోవడం వల్ల విద్యార్థుల విలువైన సమయం నష్టపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ ప్రవేశాల ప్రక్రియను ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేస్తుందో విద్యార్థులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డిగ్రీ ప్రవేశాల్లో జాప్యం వల్ల ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడకుండా తక్షణమే డిగ్రీ ప్రవేశాలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇంకా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే విద్యార్థులను సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో యుఎస్ఎఫ్ఐ అన్నమయ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆఫ్రిద్, కమలాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు గణేష్ పాల్గొన్నారు.

# బీ. ఆర్. ఎస్. నాయకుని మృతికి ఎం. ఎల్.ఏ. విచారం



ఇది కద నిజం, సికింద్రాబాద్ : మెట్టుగూడ కు చెందిన బీ. ఆర్. ఎస్. పార్టీ సీనియర్ నాయకుడు మోహన్ ముదిరాజ్ (గబ్బర్) మృతి పట్ల సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ విచారం వ్యక్తం చేశారు. శనివారం మోహన్ ముదిరాజ్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అంతిమ యాత్రలో పాల్గొన్నారు. నిబద్దత కలిగిన నాయకుడిని కోల్పోవడం విచారకరమని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మాజీ కార్పొరేటర్ రాసూరి సునీత, నేతలు పాల్గొన్నారు.

# మదనపల్లెలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు

**ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

**శాలువాలు, మెమోరాండాలతో సత్కరించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా**



ఇది కద నిజం:మదనపల్లె ఎన్వీఆర్ కళ్యాణ మండపంలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మదనపల్లె శాసనసభ్యులు ఎం. షాజహాన్ బాషా ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి సన్మానించి, మెమోరాండాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఉపాధ్యాయులకు ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె నియోజకవర్గానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు, ఎంఈఓలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంజనాద్రి నుంచి ఎల్లారెడ్డి రామాలయం వరకు హనుమ భక్తుల పాదయాత్ర

**భక్తిశ్రద్ధలతో కొనసాగిన ఆధ్యాత్మిక యాత్ర**





ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎల్లారెడ్డి: బ్రాహ్మణపల్లి అంజనాద్రి నుంచి ఎల్లారెడ్డి పట్టణంలోని శ్రీ రామాలయం వరకు హనుమ భక్తులు భక్తిశ్రద్ధలతో పాదయాత్ర నిర్వహించారు. అంజనాద్రి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పాదయాత్రను ప్రారంభించారు. హనుమాన్ నామస్మరణ, భజనలు, జై శ్రీరామ్ నినాదాలతో భక్తులు ఉత్సాహంగా ముందుకు సాగారు. పాదయాత్ర మార్గంలో పలుచోట్ల భక్తులు స్వాగతం పలికి, పాదయాత్రికులకు తాగునీరు, అల్పాహారం తదితర సౌకర్యాలు కల్పించారు.

భక్తులు క్రమశిక్షణతో పాదయాత్ర కొనసాగిస్తూ ఎల్లారెడ్డి రామాలయానికి చేరుకున్నారు. ఆలయానికి చేరుకున్న అనంతరం శ్రీరాముడికి, ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పాదయాత్రలో పెద్ద సంఖ్యలో హనుమ భక్తులు పాల్గొనడంతో ఎల్లారెడ్డి పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# రావులపాలెం - వాడపల్లి ఏటిగట్టుకు 7 కోట్లు నూతన రోడ్డుకు శంకుస్థాపన



వాడపల్లి (ఇది కద నిజం)సెప్టెంబర్ 05 : రావులపాలెం NH 216 గౌతమీ నది ఎటుగట్టు నుండి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ రోడ్డు వరకు సుమారు 7 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఎటుగట్టు రహదారి పనులకు శనివారం నాడు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ లు శంకుస్థాపన చేశారు. 6 కోట్లు సాక్సి నిధుల నుండి, రుడా నుండి కోటి రూపాయల నిధులతో ఈ రోడ్డు నిర్మిస్తున్నట్టు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. స్వామి వారి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అలాగే ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే సత్యానందరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులతో కలిసి ఎటుగట్టు ప్రాంతాన్ని, రహదారి నిర్మాణ పనులు చేపట్టనున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులతో రహదారి నిర్మాణానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని, పనులను నాణ్యతా ప్రమాణాలతో, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ రహదారి నిర్మాణంతో స్థానిక ప్రజలు, రైతులు, వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
ఆదివారం 06-09-2026

# ప్రభుత్వానికి వ్యతిరేకంగా కదం తొక్కిన విద్యార్థులు, యువత

## ర్యాలీని ప్రారంభించిన సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్




ఇది కద నిజం,సికింద్రాబాద్ : కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలనలో విద్యార్థులు, నిరుద్యోగులకు కలిగిన ప్రయోజనం శూన్యమని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలనలో వైఫల్యాల పై బీ. ఆర్. ఎస్. విద్యార్థి విభాగం సికింద్రాబాద్ నియోజకవర్గ శాఖ ఆద్వర్యంలో శనివారం తార్నాకలో నిరసన ప్రదర్శన జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని పద్మారావు గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకత్వం చేసిన హామీల్లో ఏ ప్రధాన హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ వ్యవహార శైలితో విసుగు చెందుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఫీజ్ రీయింబర్స్మెంట్ ను పట్టించుకోలేదని, దాంతో విద్యార్థులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. అదే విధంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీ. ఆర్. ఎస్. వీ. సికింద్రాబాద్ నియోజకవర్గ నేతలు సత్తి రెడ్డి, నవీన్ నాయిడు, రహీమ్ పాషా, శివానంద, దీపక్, యాదా క్రాంతి, అభి, సాయి తేజ గౌడ్, ప్రసాద్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత తో పాటు బీ. ఆర్. ఎస్. నేతలు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్లా కార్డులు ప్రదర్శించారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## భాగ్యారథి డిగ్రీ కాలేజ్ డిమాండ్



ఇది కద నిజం: హైదరాబాద్‌లోని భాగ్యారథి డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బంది ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుత నిరసన తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో అందకపోవడం వల్ల విద్యార్థులతో పాటు విద్యా సంస్థల యాజమాన్యాలు, సిబ్బంది తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా సంస్థల సక్రమ నిర్వహణకు ఈ నిధుల ఆలస్యం పెద్ద ప్రతిబంధకంగా మారిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలను చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే, కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ మాట్లాడుతూ విద్యార్థుల చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుండా నిధులు విడుదల చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. టీచర్స్ డే రోజున ఈ నిరసన చేపట్టి ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్లడమే తమ ముఖ్య ఉద్దేశమని ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను తెలియజేశారు.

# "సింహపురి పాఠశాలలో" ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



నెల్లూరు జిల్లా రాపూరు (ఇది కద నిజం):నెల్లూరు జిల్లా-రాపూరు పంచాయతీ పరిధిలోని మద్దులమడుగు సెంటరు నందుగల శ్రీ సింహపురి ఇంగ్లీషు మీడియం పాఠశాల నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు విద్యార్థినీ, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, హర్షాతిధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాపూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ యం.శ్రీనివాసరావు గారు మరియు రాపూరు సబ్ ఇన్స్పెక్టర్ జె.తిరుమల రావు గారు హాజరై విద్యార్థినీ,విద్యార్థులకు గురువు యొక్క గొప్పదనాన్ని వివరిస్తూ విద్యార్థినీ,విద్యార్థులు క్రమశిక్షణ మరియు విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలని, సమాజంలోని వింత పోకడలకు దూరంగా ఉంటూ ఉత్తమ విద్యను అభ్యసించాలని, అలాగే ఉపాధ్యాయుల యొక్క గొప్పదనాన్ని వివరిస్తూ నాణ్యతతో కూడిన విద్యను అందించాలని, విద్యార్థిని, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని, పలు సూచనలు చేస్తూ ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందజేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి తో గద్వాల విజయ లక్ష్మి భేటీ



ఇది కద నిజం: రాష్ట్ర ప్రణాళికా సంఘం నూతన వైస్ చైర్‌పర్సన్‌గా నియమితులైన గద్వాల విజయలక్ష్మి.... ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ప్రజాభవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సమతుల్య ప్రగతి లక్ష్యంగా ప్రణాళికా సంఘం మరింత సమర్థవంతంగా పనిచేసేలా కృషి చేయాలని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర అద్వితీయం.

## 61 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం.
## -- జిల్లా జాయింట్ కలెక్టర్ వై. ఖోమ్. నైడియా దేవి.




అమలాపురం (ఇది కద నిజం)సెప్టెంబర్ 05 : సమాజంలో తల్లిదండ్రులు గురువు నిత్య పూజనీయులని, అలాంటి ఉత్తమ ఉపాధ్యాయులకి సన్మానం నిర్వహించడం ఆనందదాయకంగా ఉందన్నారు జిల్లా జాయింట్ కలెక్టర్ వై. ఖోమ్. నైడియా దేవి

పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల ఆర్థిక సహకార సంస్థ చైర్ పర్సన్ రెడ్డి అనంత కుమారి, డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెటి చంద్రమౌళి, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు తోకలిసి జ్యోతి ప్రజ్వలన గావించి డాక్టర్. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, వారి వ్యక్తిత్వ వికాసానికి, ఉన్నత లక్ష్యాల సాధనకు ఉపాధ్యాయుల బోధన, మార్గదర్శకత్వం ఎంతో అవసరమన్నారు. నేటి సమాజం లో ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ అధికారులు, లాయర్లు, శాస్త్రవేత్తలుగా వివిధ రంగాల్లో రాణిస్తున్న వారి విజయాల వెనుక పాఠశాల స్థాయి ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని పేర్కొన్నారు.

దేశ రెండవ రాష్ట్రపతి, గొప్ప తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని, ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషదాయమన్నారు.

61 మంది ఉత్తమ సన్మాన గ్రహీత ఉపాధ్యాయులకు సాలువాలు కప్పి, సన్మానించి వారి సేవలకు ప్రశంస పత్రాలను పంపిణీ చేశారు.

జిల్లా విద్యాశాఖాధికారి డా. మహబూబ్ బాషా మాట్లాడుతూ కోనసీమ జిల్లా రాష్ట్ర స్థాయిలో విద్యాపరంగా ఉత్తమ స్థానంలో నిలవడానికి అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులే కారణమని, బోధన గురువులు వృత్తిపరంగా అంకితభావంతో విద్యార్థులకు విద్యా ప్రమాణాలను నేర్పుటకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తారని తెలియజేశారు.

డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చేటి చంద్రమౌళి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి కేవలం పురస్కారాలు, అవార్డులకే పరిమితం కాదని, విద్యార్థుల ఆలోచనా విధానంలో, జీవితంలో తీసుకొచ్చే సానుకూల మార్పే ఉపాధ్యాయులకు అసలైన విజయమని అన్నారు. బోధన అనేది పవిత్రమైన బాధ్యత అని, ఓర్పు, సహనం, ప్రేమ, అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులే విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు.

# ముఖ్యమంత్రి మాటలకు ప్రభుత్వం వివరణ ఇవ్వాలి సిపిఎం



కాకినాడ (ఇది కద నిజం )సెప్టెంబర్ 05: మంత్రి మండలి సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నట్టుగా ప్రముఖ దినపత్రికలో వచ్చిన విలీన గ్రామాలు, కార్పొరేషన్ ఎన్నికలు అంశంపై వచ్చిన ప్రకటన అస్పష్టంగా ఉందని, ఎన్నికలు నిలిచిపోయిన నగరపాలక, పురపాలక, గ్రామపంచాయతీలపై మరింత వివరణాత్మకమైన ప్రకటన ప్రభుత్వం చేయాలని సిపిఎం కాకినాడ రూరల్ మండల కమిటీ కోరింది. స్థానిక సుందరయ్య భవన్లో చింతపల్లి అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల కమిటీ సమావేశంలో ఈ విషయాన్ని ప్రత్యేకంగా చర్చించి అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఈ మేరకు రూరల్ మండల కమిటీ కన్వీనర్ తిరుమలశెట్టి నాగేశ్వరరావు సమావేశం నిర్ణయాన్ని విడుదల చేస్తూ ముఖ్యమంత్రి అన్నట్టుగా వచ్చిన ప్రకటనలో స్పష్టత లోపించిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి స్పష్టత ఇవ్వాలని, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేలోపులో విలిన గ్రామాల సమస్యలన్నీ ప్రభుత్వ ప్రత్యేక చర్యలు చేపట్టి పరిష్కరించాలని, అందుకు ఒక యంత్రాంగాన్ని నియమించాలని సిపిఎం కోరింది. రాజమండ్రి నగరానికి ఏడేళ్లుగా, కాకినాడ నగరానికి నాలుగేళ్లుగా, విలీన గ్రామాలకు17 ఏళ్లుగా ఎన్నికలు లేకపోవడం మన పాలనా వ్యవస్థ వైఫల్యాలకు అద్దం పడుతుందని కమిటీ తీవ్రంగా విమర్శించింది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి కోర్టుకు వెళ్లిన వారితో సంప్రదింపులు జరిపి సంపూర్ణంగా పాలనా వ్యవస్థ లన్నింటికీ ఎన్నికలు నిర్వహించి 73, 74 రాజ్యాంగ సవరణ స్ఫూర్తికి నిలబడాలని పార్టీ కోరింది. సెక్షన్ 3 ప్రకారం ప్రభుత్వానికి ఉన్న విశిక్షణా అధికారాన్ని ఉపయోగించి నేడున్న వివాదాలను ప్రభుత్వం పరిష్కరించాలని సిపిఎం కోరుతున్నది. పాలనా వ్యవస్థలకు ప్రజాపాలన దూరం చేసి ఎలాంటి ఎన్నికలు లేకుండా ప్రత్యేక అధికారులతో బూరోక్రటిక్ పాలన చేపట్టడం రాజ్యాంగ ఉల్లంఘన కాగలదని, ఇందుకు ప్రభుత్వం బాధ్యత వహించవలసిన అవసరం ఉందని సిపిఎం అభిప్రాయపడింది.


కాకినాడ రూరల్ మండలంలోని ఇంద్రపాలెం, చీడిగ, తూరంగి, రమణయ్యపేట, వలసపాకల, వాకలపూడి ఆరు గ్రామాలను కాకినాడ కార్పొరేషన్ లో విలీనం చేసి కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించాలనే అభిప్రాయంకు సిపిఎం కట్టుబడి ఉంటూనే ముఖ్యమంత్రి అన్నట్టుగా వచ్చిన ప్రకటనకైనా ప్రభుత్వం కట్టుబడి ఉండి త్రికరణ శుద్ధిగా పాలన వ్యవస్థలకు ఎన్నికలు నిర్వహించాలని సిపిఎం కోరుతుంది. కాకినాడ నగరం గ్రేటర్ కాకినాడ నగరంగా అభివృద్ధి కావడానికి అవసరమైన ప్రకృతి సిద్ధ అవకాశాలను సద్వినియోగం చేయాలని, తగిన మౌలిక చర్యలు చేపట్టాలని, అందుకు అవసరమైన విలీన గ్రామాల సంఖ్యనూ పెంచుకుంటూ వెళ్లాలని, అందులో భాగంగా ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించిన ఆరు గ్రామాలను కార్పొరేషన్ లో విలీనం చేయాలని పార్టీ కోరింది. 17 ఏళ్లుగా అభివృద్ధికి దూరమైన ఈ ఆరు గ్రామాలు తిరిగి అభివృద్ధిపథంలో నడపాలంటే కార్పొరేషన్ లో విలీనం తప్ప వేరే మార్గం లేదని పార్టీ అభిప్రాయపడుతుంది. సమావేశంలో పార్టీ నాయకులు పెద్దింశెట్టి రామకృష్ణ తొట్టిపూడి రాజా తదితరులు పాల్గొన్నారు.

# మైదుకూరులో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం..




ఇది కద నిజం న్యూస్ కడపజిల్లా సెప్టెంబర్ 05: జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మైదుకూరు లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో టీచర్ల సమన్వయంతో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోశెట్టి రామ్మోహన్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. భారత స్వర్గీయ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 138 వ జయంతి సందర్భంగా ఆయన టీచర్లు మరియు విద్యార్థులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్మోహన్ మాట్లాడుతూ.. విద్యార్థులు రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నతమైన లక్ష్యంతో క్రమశిక్షణ, చక్కటి విద్యా బుద్ధులను అలవర్చుకున్నప్పుడే, విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకుంటారని సూచించారు. ఈ సందర్భంగా ఇదే కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది కార్యదర్శి ఆవుల శ్రీనివాసులు మాట్లాడుతూ.. ముఖ్యంగా విద్యార్థులు, ఉపాధ్యాయులపై గౌరవభావం, మహిళల పట్ల సభ్యత, తల్లి,దండ్రులు, గురువుల పట్ల గౌరవం తదితర అలవాట్లను విద్యార్థులు పెంపొందించుకోవాలని, సూచించారు. ఈ సందర్భంగా గత ఏడాది పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో హిందీ, సాంఘిక శాస్త్రం సబ్జెక్టులలో ఎక్కువ మంది విద్యార్థులు వారి యొక్క ఉత్తమ ప్రతిభతో మంచి ఫలితాలను సాధించిన నేపథ్యంలో హిందీ ఉపాధ్యాయురాలు మాధవీలత, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి లను జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ టీచర్ల ఆధ్వర్యంలో శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ఏ రాముడు, తవ్వా ఓబుల్ రెడ్డి, సురేంద్రనాయక్, రామ్ నాయక్, రాజేంద్ర ప్రసాద్, పద్మజ, నీరజ, మాధవిలత, చౌడేశ్వరి, స్వర్ణలత, స్వర్ణలక్ష్మి, సునీత, రమాదేవి, భారతి, నారాయణమ్మ, సుబ్బమ్మ, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకృష్ణుని కళ్యాణం



నెల్లూరు జిల్లా రాపూరు(ఇది కద నిజం):- నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని మద్దెలమడుగు సెంటర్లలో శ్రీశ్రీశ్రీ రాధాకృష్ణ సమేత ఆలయంలో శ్రీకృష్ణుని కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి.

శ్రీకృష్ణుని కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణ వేడుకను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.

కళ్యాణ మహోత్సవం అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

శ్రీకృష్ణుని కళ్యాణ వేడుకలతో ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ మహోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

శ్రీకృష్ణ పరమాత్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆలయ నిర్వాహకులు ఆకాంక్షించారు.

# భారతీయ జనతా పార్టీలోకి 30మంది చేరిక



నెల్లూరు జిల్లా రాపూరు (ఇది కద నిజం): -ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని రాపూరు మండలంలోని తెలుగుగంగ అతిథి గృహంలో వెంకటగిరి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ సమన్వయకర్త యస్.యస్. ఆర్.నాయుడు ఆదేశాల మేరకు రాపూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాపూరు మండలం లోని వేపినాపి పంచాయతీ పరిధిలోని రామదేవిపల్లికి చెందిన చేమిర్తి మనోజ్ కుమార్ రాజు మరియు అతనితో పాటు సుమారు ముప్పై మందిపైగా భారతీయ జనతా పార్టీలో చేరారు. అనంతరం మీడియా సమావేశంలో చేమిర్తి మనోజ్ కుమార్ మాట్లాడుతూ నాకు మన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అంటే ఏంతో అభిమానం అని,భారతదేశ ప్రజలు కోసం ఆయన చేపట్టే అనేక సంక్షేమ పథకాలు చేపట్టడం వాటిని ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగచేసుకోవడం చాలా బాగా నచ్చింది అని ఆయన చేపట్టే అనేక పథకాల నన్ను ఏంతో ఆకర్షించేయని తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాపూరు మండలం అధ్యక్షులు దూడల పెంచలయ్య, భాజాపా నాయకులు తిక్కమనేని వెంకటరత్నం నాయుడు, మనుబోలు శివప్రసాద్,ప్రదీప్ రెడ్డి, సామర్ల జయ సింహ,తదితరులు పాల్గొన్నారు.